క్లుప్తంగా

నారాయణస్వామి ఆదాయం రూ.1.70 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్ట పాలెం నారాయణస్వామి ఆలయానికి ఆది వారం రూ.1,70,203 ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహ బాబు సోమవారం తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.68,790, లడ్డు ప్రసాదాల అమ్మకం ద్వారా రు.14,600, ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్న దానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.61,697లు, మహాప్రాకార నిర్మాణానికి రూ.25,116, మహాప్రాకార నిర్మాణానికి జిల్లాలోని కొమరోలుకు చెందిన చలిచీమల సుబ్బరాయుడు, వెంకట సుబ్బమ్మ దంప తులు రూ.25,116 విరాళం అందజేశా రన్నారు. కొమ్మినేని వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి

కనిగిరి రూరల్: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మున్సి పల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. అం తర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని సోమవారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాతావరణ కాలుష్యాన్ని నివా రించాలన్నారు. పచ్చదనంతోనే మంచి ఆరోగ్యం లభిస్తోందన్నారు. ఓజోన్ పొరను రక్షించడం జీవితాన్ని రక్షించడమే అన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు మంద్రు రమేష్, నవకు మార్ తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం


పూర్తిగా తగలబడిన పూరిగుడిసె

సింగరాయకొండ: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. ఈ సంఘటన సోమవారం మండలంలోని పాకల పల్లెపాలెం లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం..పా కల పల్లెపాలెంకు చెందిన మోపిదేవి జాలలక్ష్మి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపం లోని పూరిగుడిసులో ఒంటరిగా ఉంటుంది. ఉదయాన్నే జాలలక్ష్మి సోమరాజుపల్లి పం చాయతీ సాయినగర్ లోని తన కుమార్తె ఇం టికి వెళ్లింది. ఈ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలంటుకొని గ్యాస్ సిలిం డర్ పేలింది. ప్రమాదంలో గుడిసె పూర్తిగా దగ్ధం కావడంతో ఇంట్లోని రూ.50 వేల విలు వైన సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు టంగుటూరు అగ్నిమాపక కేంద్రా నికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు.

సోషల్ ఆడిట్ పారదర్శకంగా నిర్వహించాలి


మాట్లాడుతున్న డీవీఓ ఝాన్సీరాణి

సీఎస్‌పురం(పామూరు): మండలంలో గత ఏడాది 2023–24 ఆర్థిక సంవత్సరంలో జరి గిన ఉపాధి పనుల సోషల్ ఆడిట్‌ను క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని డీవీఓ ఝాన్సీరాణి అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏపీఓ వాక్యవతి అధ్యక్షతన సోషల్ ఆడిట్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా డీవీఓ ఝాన్సీరాణి మాట్లాడుతూ మం డలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్దేశం చిన తేదీల్లో గ్రామసభలు నిర్వహించా లన్నారు. ఈసందర్భంగా గ్రామసభల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన, రికార్డుల పరిశీలనలో తీసుకోవాల్సిన మెళకు వలు వివరించారు. ఎస్ఆర్‌పి టి.వెంకటేశ్వర రెడ్డి, ఏపీడీ వెంకటస్వామి, డీఆర్‌పిలు, టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యమా..?

- డంపింగ్ యార్డులను తలపిస్తున్న రహదారులు
- కలెక్టర్ ఆదేశించినా చర్యలు శూన్యం
- రోడ్ల పక్కనే చెత్త డంపింగ్

ఈ ఫొటోలో కనిపిస్తున్నవి చెత్త డంపింగ్ యార్డులనుకుంటే పొరపాటే..అవి నిత్యం వేల మంది సంచరించే కొండపి నుంచి జాళ్లపాలెం వెళ్లే రోడ్డులో నిర్లక్ష్యంగా వేసిన చెత్త. అటు వైపు వెళితే ఆస్పత్రి పాలయ్యే విధంగా చెత్తను రోడ్డు పక్కనే డంపింగ్ చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనిపై కలెక్టర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే తొలగించినా ఆదేశించినా మొద్దునిద్ర పోతున్న అధికారుల్లో ఇసుమంతైనా చలనం ఉండటం లేదు.


రోడ్లకి ఇరువైపులా సగం రోడ్డులోకి వచ్చిన చెత్త


చెత్తలో సంచరిస్తున్న పందులు

కొండపి(సింగరాయకొండ): కొండపిలో రోడ్లు డం పింగ్ యార్డులను తలపిస్తున్నాయి. కొండపి నుంచి జాళ్లపాలెం వెళ్లే రోడ్డులో చెత్తా చెదారం నిండి మురికికూపంగా మారింది. పంచాయతీలోని సేక రించిన చెత్తను జాళ్లపాలెం రోడ్డులో రోడ్డు పక్కనే డంప్ చేస్తున్నారు. ఆ చెత్తా చెదారం మొత్తం గాలికి రోడ్ల మీదకు చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీనికి తోడు పందులు, కుక్కలు చెత్త లోకి వెళ్లి రోడ్డు మీదకు నెడుతుండటంతో పాదచా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పం దులు, కుక్కలు ఆ ప్రాంతాన్నే నివాసంగా మార్చుకోవడంతో ఆ వైపు వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో అటే వెళ్లి రోగాల బారిన పడుతున్నారు. నెలల తరబడి చెత్తను అక్కడే ఉంచ డంతో కుళ్లి తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ రోగాలు ప్రబలుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సేకరించిన చెత్తను ఊరికి దూరంగా జన సంచారం లేని ప్రాంతాల్లో పారవే యాల్సి ఉండగా అవేమీ పట్టించుకోవడం లేదు. ఎవరైనా రాజకీయ నాయకులు వచ్చినప్పుడు మాత్రమే పారిశుధ్య పనులు నిర్వహిస్తూ మిగిలిన రోజుల్లో పట్టించుకోవడం లేదన్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ ఆదేశించిన చర్యలు నిల్

రెండు నెలల క్రితం కలెక్టర్ కొండపి గ్రామంలో పర్యటించినప్పుడు అక్కడ ఉన్న చెత్తను వెంటనే తొలగింగించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని ఆదేశించారు. రోడ్డు పక్కన చెత్తను వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అప్పటి తహసీల్దార్ మరుగున పడిన డంపింగ్ యార్డును పునఃప్రారంభించేందుకు ప్రయత్నాలు చేశారు. ఇంతలోనే ఆయన బదిలీ కావడంతో ఆ పనులు నిలిచిపోయాయి. ఆ తరు వాత చెత్త సమస్య గురించి పట్టించుకోలేదు. ఈ విషయమై తహసీల్దార్ పి.మురళిని వివరణ కోరగా..విషయం తన దృష్టికి రాలేదని, వెంటనే ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమ స్యను పరిష్కరిస్తానని తెలిపారు.

ఆగని ఇసుక దందా..!

- గ్రామస్తుల సమాచారంతో విజిలెన్స్, మైనింగ్ అధికారుల దాడులు
- ముందస్తు సమాచారంతో జాగ్రత్తపడ్డ టిప్పర్, పొక్లెయిన్ డ్రైవర్లు
- తూతూమంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకున్న అధికారులు


ఇసుకరీచ్‌లో చిల్లచెట్ల మధ్యలో ఉన్న భారీ పొక్లెయినర్


పశువుల ఆసుపత్రివద్ద ఉన్న టిప్పర్

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలో ఇసుక దందాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. సోమవారం రాత్రి మున్నంగి సీపుడ్స్ సమీపంలోని పాలేరులో టిప్పర్ల ద్వారా పచ్చ తమ్ముళ్లు ఇసుక అక్రమ రవాణాకు తెరతీశారు. దీంతో విషయం తెలిసిన గ్రామస్తులు ఎస్పీ ఏఆర్ దామోదర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, మైనింగ్‌శాఖ జేడీ జగన్నాథ రావుకు సమాచారం అందించారు. మున్నంగి సమీ పంలోని పాలేరు నుంచి భారీ పొక్లెయినర్లతో నాలుగు టిప్పర్ల ద్వారా రవాణా చేస్తున్నారని సమాచారం ఇవ్వ డంతో కలెక్టర్ అన్సారియా మైనింగ్ జేడీ జగన్నాథరా వును అప్రమత్తం చేశారు. దీంతో జగన్నాథరావు విజిలెన్స్ అధికారులను సంఘటన స్థలానికి పంపిం చారు. అయితే విజిలెన్స్ అధికారులు వస్తున్నారన్న సమాచారం అందుకున్న ఇసుక మాఫియా ముందస్తు జాగ్రత్తపడి ఇసుక రీచ్‌లో లేకుండా బయటకు వచ్చారు. భారీ పొక్లెయినర్లను రీచ్‌లోని చిల్లచెట్లల్లో దాచిపెట్టారు. తర్వాత రీచ్ వద్దకు వచ్చిన విజిలెన్స్ అధికారి అక్కడ ఎలాంటి ఇసుక అక్రమ రవాణా జర గడం లేదని, వాహనాలు కూడా లేవని, ఇది కేవలం తప్పుడు సమాచారం మాత్రమేనని ఉన్నతాధికారు లకు తెలిపి వెళ్లిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. వాస్తవానికి పొక్లెయినర్ రీచ్‌లోని చిల్లచెట్లు మధ్య ఉన్నా సీజ్ చేయకుండా వెళ్లిపోయారని స్థాని కులు విమర్శిస్తున్నారు. మైనింగ్ అధికారులు సైతం తూతూమంత్రంగా తనిఖీ చేసి చేతులు దులుపుకోవ డంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

నేడు సామూహిక వినతులు

సీఎస్‌పురం(పామూరు): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఆం ధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం అన్ని సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేయను న్నట్లు రైతుసంఘ మండల కార్యదర్శి రత్నారెడ్డి తెలి పారు. ఈమేరకు సోమవారం రైతుల సమస్యలతో కూడిన వినతిపత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులకు పెట్టుబడి సాయంకింద ఇస్తామన్న రూ.20 వేలను తక్షణం ఇవ్వాలన్నారు. 2023 సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లో పంటలు సాగుచేసి కరువుతో నష్ట పోయిన రైతులకు సమగ్ర ఉచిత పంటల బీమా అమలు చేయాలన్నారు. రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ అమలుచేయాలన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే జీఓ 22ను రద్దు చేయాల న్నారు. భూయజమాని సంతకంతో సంబంధం లేకుం డా వాస్తవ కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాల న్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి నిర్వాసితులకు పరిహారం చెల్లించి సాగునీరు ప్రాజెక్టు లోకి వదలాలన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

కోలాహలంగా నిమజ్జనోత్సవాలు


మద్దిపూడిలో ప్రత్యేక అలంకరణలో గణనాథుడు


పాకల బీచ్‌లో వినాయక నిమజ్జనం


శివాలయం వద్ద ఉన్న వినాయకుని ఊరేగింపు

మద్దిపూడి: గణనాథుని నిమజ్జనోత్సవాలు కోలాహ లంగా సాగుతున్నాయి. 9 రోజుల పాటు పూజలం దుకున్న గణనాథుని విగ్రహాలను నిమజ్జనానికి తర లివెళ్లాయి. స్థానిక నడిగడ్డ సెంటర్‌లో నడిగడ్డ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినా యక విగ్రహం వద్ద అర్చకులు గండ్రకోట శ్రీనివాస శర్మ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసిన అనంతరం ప్రసాదులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా లంబోదరుణ్ణి విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి యువతీ,యువకులు వేసిన కోలాట నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

ఉలవపాడు: వినాయక చవితి పర్వదినం సం దర్భంగా మండల పరిధిలో 9వ రోజు రాత్రి గ్రామో త్సవాలు నిర్వహించారు. మండల పరిధిలోని 12 గ్రామాలలో ఏర్పాటుచేసిన విగ్రహాలు మూడవ రోజు నుంచి వరుసగా నిమజ్జనాలు చేశారు. రామాయపట్నం, అలగాయపాలెం సముద్ర తీరాల్లో భక్తులు నిమజ్జనాలు చేసి సముద్రస్నాన మాచరించారు. మండల పరిధిలోని తీరంలో మొత్తం 42 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు మెరైన్ పోలీసులు తెలిపారు.

సింగరాయకొండ: మండలంలోని పాకల బీచ్‌లో సోమవారం పదవ రోజు వినాయక నిమజ్జనాలు జోరుగా జరిగాయి. మండలంతో పాటు చుట్టుప్ర క్కల మండలాల ప్రజలు భారీగా విగ్రహాలను బీచ్‌లో నిమజ్జనం చేసి సముద్రస్నానాలు చేశారు. టంగు టూరు మండలం జమ్ములపాలెంలో వైఎస్సార్ సీపీ ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. పాకలలో ఒక్కరోజు 130 విగ్రహా లను నిమజ్జనం చేసినట్లు ఎస్సై బి. మహేంద్ర తెలి పారు. బీచ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు సీఐ సీహెచ్ హజరత్తయ్య పేర్కొన్నారు.


ఉలవపాడులో వినాయకగుడిలోని విగ్రహాల ఊరేగింపు


వినాయకుడిని సముద్రంలో నిమజ్జనం చేస్తున్న భక్తులు


రామాయపట్నంలో సముద్రస్నానం చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో మీలాద్ ఉన్ నబీ వేడుకలు


ముస్లిం పెద్దలకు స్వీట్లు అందచేస్తున్న సీఐ ఎస్‌కే ఖాజావలి, ఎస్సై త్యాగరాజు

కనిగిరి రూరల్: మీలాద్ ఉన్ నబీ(ప్రవక్త పుట్టిన రోజు) పర్వదినం వేడుక లను సోమవారం కనిగి రిలో ఘనంగా నిర్వహిం చారు. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదానం, సేవా హిత కార్యక్రమాలు నిర్వహించారు. సీఐ ఎస్‌కే ఖాజావలి, ఎస్సై టి.త్యాగరాజులు పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో ఉన్న ఛోటి మసీద్(దర్గా మసీద్) లోని ముస్లింలకు స్వీట్లు అందచేశారు. అనంతరం జరి గిన ప్రత్యేక దువాలో పాల్గొన్నారు. అలాగే 13వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ ఆధ్వర్యంలో చిన్నారులకు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు వురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచాన్ని శాంతి వైపు నడిపిం చిన దివ్య చరితుడు మహమ్మద్ ప్రవక్త అని కీర్తించారు. అల్లాహ్ కృపతో సర్వమానావళి సుఖ శాంతులతో, సంతోషా లతో విరజిల్లాలని ఆకాంక్షించారు. 8వ వార్డులో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొ న్నారు. అనంతరం జరిగిన అన్నదానాన్ని ప్రారంభించారు. తొలుత దర్గాలో ప్రార్థనలు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసుల రెడ్డి, రీటా ఫయాజ్, ఎస్‌కే ఫిరోజ్, ఎస్ జంషీర్, రోషన్ సందా ని, జిలాని, బడే, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


ర్యాలీలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ పార్వతి

కనిగిరి రూరల్: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోం దని సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతీ అన్నారు. మండలంలోని లింగారెడ్డిపల్లి పంచాయతీ కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పార్వతి మాట్లాడుతూ మనం తినే ఆహారంలో అన్ని రకాల పోషక పదార్థాలు సమపాళ్లల్లో ఉంటే మంచిద న్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహార కిట్లను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. తొలుత పోషకాహార విలువల ప్రాముఖ్యత తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ సరస్వ తీ, ఎం జ్యోతి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, గర్భిణులు, బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.780/2023
FDP No.126/2012
O.S.No.10/1999
కొల్లా సుందరమ్మ ... పిటీషనర్/వాది
వర్సెస్
కొల్లా నారయ్య (డైడ్) & వగైరా
....రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు,
రావెళ్ల ప్రభావతి, W/o. హరివర్ధనరావు, కట్టావారిపాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబర్ పిటీషన్‌లో మీరు ప్రతివాదిగా వున్నారు. మీకు పై కోర్టు నుండి అనేక సార్లు పిటిషనరు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను తేది.19-09-2024కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము ఉదయం గం.10.30ని.లకు పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 19-09-2024
ఇట్లు: Ch.హరికృష్ణ, న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.781/2023
FDP No.126/2012
O.S.No.10/1999
కొల్లా సుందరమ్మ ... పిటీషనర్/వాది
వర్సెస్
కొల్లా నారయ్య (డైడ్) & వగైరా
....రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు,
రావెళ్ల ప్రభావతి, W/o. హరివర్ధనరావు, కట్టావారిపాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబర్ పిటీషన్‌లో మీరు ప్రతివాదిగా వున్నారు. మీకు పై కోర్టు నుండి అనేక సార్లు పిటిషనరు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను తేది.19-09-2024కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము ఉదయం గం.10.30ని.లకు పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 19-09-2024
ఇట్లు: Ch.హరికృష్ణ, న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.782/2023
FDP No.126/2012
O.S.No.10/1999
కొల్లా సుందరమ్మ ... పిటీషనర్/వాది
వర్సెస్
కొల్లా నారయ్య (డైడ్) & వగైరా
....రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు,
రావెళ్ల ప్రభావతి, W/o. హరివర్ధనరావు, కట్టావారిపాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబర్ పిటీషన్‌లో మీరు ప్రతివాదిగా వున్నారు. మీకు పై కోర్టు నుండి అనేక సార్లు పిటిషనరు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ పిటీషన్‌ను తేది.19-09-2024కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము ఉదయం గం.10.30ని.లకు పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 19-09-2024
ఇట్లు: Ch.హరికృష్ణ, న్యాయవాది, కందుకూరు.


ముసికి సాగర్ నీరు సాధనకు ఉద్యమం

- రైతు, వ్యవసాయ కార్మిక రైతు కూలీ సంఘాల పిలుపు


సమావేశంలో పాల్గొన్న రైతులు, రైతు కూలీ సంఘం నాయకులు

కొండపి (సింగరాయకొండ): ముసికి సాగర్ నీరు సాధించేందుకు ఉద్యమించాలని రైతు వ్యవసాయ కార్మిక రైతు కూలీ సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. కొండపిలోని పంచాయతీరాజ్ అతిథి గృ హంలో ముసి పరివాహక ప్రాంతాల రైతులు, రైతు కూలీలతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయ కుడు కేజీ మస్తాన్, రైతు సంఘ నాయకులు ఆర్ లక్ష్మి అధ్యక్షత వహించారు. రైతు సంఘ జిల్లా కార్యదర్శులు పమిడి వెంకట్రావు, కె.వీరారెడ్డి మాట్లాడుతూ దేశమంతా వరదలతో వేల టీఎం సీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తుంటే కొం డపి ప్రాంతంలో తాగటానికి నీళ్లు కూడా లేకపో వడం విచారకరమ న్నారు. కొండపి ప్రాం తమే కాకుండా జిల్లా అంతా ప్రధానంగా వర్షాధార పంటలే పం డుతున్నాయన్నారు. రైతు కూలీ సంఘం నాయకుడు పరిటాల కోటేశ్వర రావు, వై.నాగరాజు మాట్లాడుతూ ముసికి శాశ్వతం గా ఒక టీఎంసీ నీరు లభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సాధించాలన్నారు. రబీ సీజన్ ప్రారంభ మవుతుందని, పొగాకు సాగుకు ముసికి సాగర్ నీరు రాకపోతే సాధ్యం కాదని తెలిపారు. ముసి పరి వాహక ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామాల రైతులు రైతు కూలీలను కదిలించి ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు ముప్పరాజు చెంచయ్య, వేజెండ్ల సిం గయ్య, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, పుట్టా రామారావు, మద్దినేని సురేష్, జి.వందనం, కోట పాటి రమణయ్య, ఎం వెంకటేశ్వర్లు, గుల్లపల్లి వెం కట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం


సమావేశంలో మాట్లాడుతున్న జీవీబీకుమార్

వలేటివారిపాలెం: ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని సీపీ ఎం మండల నాయకుడు జీవీబీ రవికుమార్ అన్నారు. మండలంలోని అంకభూపాలపురం గ్రామంలో ఎం జక్రయ్య అధ్యక్షతన సోమవాం సీపీఎం మహాసభ నిర్వహించారు. తొలుత ఇటీవల మృ తి చెందిన సీపీఎం జాతీయ నాయకుడు సీతారాం ఏచూరికి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్లు కొల్లగొడుతున్నాయన్నారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శులుగా మాదాల రమణయ్యను, దువ్వూరి జాన్‌ను ఏకగ్రీవం గా ఎన్నుకుంటునట్లు తెలిపారు. రమణయ్య మాట్లాడతూ పార్టీ కృషి ఫలితం గా అంకభూపాలపురంలోని దళితులకు సంబంధించిన 90 ఎకరాల భూము లను దళితులకు దక్కాయన్నారు. ఇదే స్ఫూర్తిలో రానున్న కాలంలో ప్రజల కోసం బలమైన ఉద్యమాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు.

ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

సీఎస్‌పురం(పామూరు): రోడ్డు పక్కన వాకింగ్ చేస్తున్న వారిని అతివేగంతో ఆటో ఢీకొట్టిలో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.ప్రేమ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని గణేషునిపల్లి గ్రామానికి చెందిన కవులూరి మస్తానమ్మ తన బంధువులు మరో నలుగురితో కలిసి రోడ్డుపక్కన వాకింగ్‌కి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంలో గ్రామ సమీపంలోకి వచ్చేసరికి వెనుక నుంచి పోకల సుధాకర్ ఆటో వేగంగా వచ్చి మస్తానమ్మను ఢీకొనగా గాయాలయ్యాయి. క్షతగాత్రురాలు మస్తానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న సింహాద్రి, కొండలరావు

పామూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ సంఘటన మండలంలోని కొండారెడ్డి పల్లె అడ్డరోడ్డు 167బి జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే.. జరుగుమల్లి మండలం పచ్చవ గ్రామానికి చెందిన చిం తగుంట్ల సింహాద్రి బైక్‌పై పనిమీద కడపకు వెళ్తు న్నాడు. కొండారెడ్డిపల్లె అడ్డరోడ్డు సమీపంలో 167బీ జాతీయ రహదారిపై పడి ఉండగా తలకు తీవ్రగా యాలై చెవుల్లోంచి రక్తం స్రావం జరుగుతోంది. సిం హాద్రి బైక్‌ను ఏదైనా వాహనం ఢీకొట్టిందా, అదుపు తప్పి పడిపోయాడా తెలియాల్సి ఉంది. మండలం లోని దక్షిణ బొట్లగూడూరుకు చెందిన చల్లా కొండల రావు గడ్డికోసం బైక్‌పై తోటలోకి వెళ్తుండగా రోడ్డుపై పడిఉన్న సింహాద్రిని పరిశీలిస్తున్నాడు. పామూరు నుంచి కందుకూరువైపుకు పోతున్న కారు కొండలరా వును బలంగా ఢీకొట్టింది. ఘటనలో కొండలరావుకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో సీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి సిఫార్సు చేశారు.

30 లోగా ఈ-క్రాప్ చేయించుకోవాలి

పొన్నలూరు: ఖరీఫ్ సీజన్ పంటలకు సంబంధించిన ఈ-క్రాప్ నమోదును రైతులు ఈ నెల 30 లోగా నమోదు చేయించుకో వాలని ఏఓ పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు చేస్తేనే పంటలకు బీమా వర్తిస్తుందన్నారు. ఖరీఫ్ కాలానికి ఎం పిక చేసిన పంటలకు ప్రభుత్వం ఉచితంగా బీమా కల్పిస్తుం డగా, రబీకి మాత్రం రైతులు బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉం టుందన్నారు.

ఆటో బోల్తా ఒకరికి గాయాలు

మద్దిపూడి: ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టడంతో వ్యక్తికి గాయా లయ్యాయి. ఈ సంఘటన మండలంలోని గుండ్లసముద్రం బస్టాండ్ సెంటర్‌లో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని అంకేపల్లి గ్రామానికి చెం దిన ఆటో డ్రైవర్ బీరం జనార్దన్‌రెడ్డి అంకేపల్లిలో ప్యాసింజర్‌ను ఎక్కించుకుని పొదిలికి బయలు దేరాడు. అదే గ్రామానికి చెం దిన ఉప్పతి పెద్దిరెడ్డి భార్య అయిన నర్సమ్మకు అనారోగ్యంగా ఉండటంతో అదే ఆటోలో కనిగిరికి తీసుకెళుతున్నాడు. సరిగ్గా గుండ్లసముద్రం బస్టాండ్‌కు రాగానే ఆటో అదుపుతప్పి రోడ్‌పై బోల్తా పడింది. సంఘటనలో పెద్దిరెడ్డి కాలుకు గాయమై నట్లు స్థానికులు తెలి పారు. గాయపడ్డ పెద్ది రెడ్డిని పొదిలి ప్రైవేట్ వైద్యశాలకు తరలిం చారు.